# తెలంగాణ.. దేశంలోనే నంబర్ వన్

- సీఎం కేసీఆర్ విజన్‌తోనే అభివృద్ధి
- ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం

నర్సంపేట, నవంబర్ 16: 'తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది.. ఇది కేసీఆర్ ఘనత' అని రాష్ట్ర ఫిల్మ్‌బోర్డు కార్పొరేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సెల్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం, ఎన్ఆర్ఐ సెల్ నాయకుడు తన్నీరు మహేశ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం నర్సంపేట పట్టణంలో ప్రచారం చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అమెరికా నుంచి భారతీయులు వచ్చిన సందర్భాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధిని చూసి మెచ్చుకుంటున్నారని, సూపర్‌స్టార్ రజనీకాంత్ వంటి వారు కూడా హైదరాబాద్ న్యూయార్క్, లండన్ నగరాల మాదిరిగా అభివృద్ధి చెందిందని అంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ విజన్‌తో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఆర్ఐలకు తెలంగాణ రాష్ట్రంతో ఎంతో అనుబంధం ఉందన్నారు. తమకు ఉద్యోగాలు ఉంటే సరిపోదని, తెలంగాణలో ఉన్న తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అన్నదమ్ములు బాగుండాలనే ఉద్దేశంతో ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారని, రైతుబంధు కూడా బంద్ చేస్తామని చెబుతున్నారని తెలిపారు. ఉద్యమ కాలంలో నర్సంపేటలో సీఎం కేసీఆర్ పక్కనే ఉండి కొట్లాడిన వారిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉన్నారని, ఎమ్మెల్యే పెద్దిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నర్సంపేట మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నర్సంపేటను వ్యవసాయ, విద్య, వైద్య హబ్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. బిందులత, పిన్న భాస్కర్, శనబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ కూర్మాచలం

## నర్సంపేట అభివృద్ధికి కృషి చేసిన 'పెద్ది'

నర్సంపేట, నవంబర్ 16: నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్ అన్నారు. ఎమ్మెల్యే పెద్దిని మరోసారి గెలిపించాలని కోరుతూ మహిళలు గురువారం పట్టణంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ నర్సంపేటకు మెడికల్ కళాశాల తెచ్చారని, జిల్లా స్థాయి ఆస్పత్రిని 450 పడకలకు అప్‌గ్రేడ్ చేయించారని తెలిపారు. నియోజకవర్గానికి రూ.590కోట్లతో నియోజకవర్గానికి పాకాల, రంగాయ ప్రాజెక్టులు సాధించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని తెలిపారు. పాకాలకు గోదావరి జలాలను శాశ్వత జలాలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. నర్సంపేటలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మార్కెట్ డైరెక్టర్ వాసం కరుణ, బీ సరళ, బొట్ల సరోజన, ఇస్రం స్వాతి, గ్యాదె శైలజా, ఇంద్ర, కవిత, సరిత, లక్ష్మి, ప్రవళిక, స్వరూప పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పెద్ది తరపున ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీ

## లంబాడాలు బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 16: లంబాడా గిరిజనులు అందరూ నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికే ఓటు వేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, భూక్యా జగన్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పుల్లాయబోడు తండాలో ఎమ్మెల్యే పెద్ది తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజనబంధు ప్రకటించిన కేసీఆర్ వెంట ఉండాలన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, లింక్, బీటీ రోడ్ల నిర్మాణంతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. సర్పంచ్ బోడ సమ్మునాయక్, అధ్యక్షుడు భిక్షపతి, ముఖ్య నాయకులు దరావత్ సుభాష్, కిషన్‌నాయక్, బాలాజీనాయక్ పాల్గొన్నారు.


పుల్లాయబోడు తండాలో ప్రచారం నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

## మండల పూజోత్సవాలు ప్రారంభం

నర్సంపేట, నవంబర్ 16: నర్సంపేటలోని అయ్యప్పస్వామి ఆలయంలో 23వ మండల పూజోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ తెలిపారు. గురువారం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రూ.2కోట్లతో ఆలయ పునర్‌నిర్మాణ పనులు చేపట్టామని, దాతలు సహకరించాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లా, డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 43 రోజులపాటు చేసే మహా అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్సవాలు ప్రారంభించి హోమం నిర్వహించారు. మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, శ్రీరాంఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, చకిలం కృష్ణమూర్తి, చెంచారావు, ఆకుల ప్రభాకర్, చింతల నిరంజన్, శ్రీనివాస్, భూపతి కృష్ణమూర్తి పాల్గొన్నారు.


అయ్యప్ప ఆలయంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కమిటీ చైర్మన్, సభ్యులు

## అభ్యర్థులు నిబంధనలను పాటించాలి

నర్సంపేట, నవంబర్ 16: పోటీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎన్నికల అబ్జర్వర్లు అమిత్ ప్రతాప్‌సింగ్, షణ్ముగరాజన్ అన్నారు. గురువారం నర్సంపేటలోని ఆర్వో కార్యాలయంలో పోటీల అభ్యర్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి ఏజెంట్లతో ఎన్నికల ఖర్చులను ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. నవంబర్ 18, 22, 27వ తేదీల్లో బ్యాంకు ఖాతాలను పరిశీలించేందుకు ఏ, బీ, సీ మూడు రిజిస్టర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒరిజినల్ రశీదులు, జత జిరాక్స్ కాపీల తోనిర్దేశించిన తేదీల్లో ఉదయం 10.30 గంటలకు రిటర్నింగ్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. ఆర్‌ఓ కృష్ణవేణి, ఏఆర్‌ఓ విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ముస్లింలకు సముచిత స్థానం

నెక్కొండ, నవంబర్ 16: బీఆర్ఎస్‌తోనే ముస్లింలకు సముచిత స్థానం దక్కిందని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము అన్నారు. నెక్కొండలో ముస్లిం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ముస్లింలకు షాదీముబారక్ అమలుతోపాటు మైనార్టీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా మతకల్లోలాలు లేవన్నారు. నెక్కొండలో షాదీఖానా, మసీదుల మరమ్మతులకు భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. మైనార్టీలంతా బీఆర్ఎస్ ఓటు వేయాలని, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల బాధ్యులు అబ్దుల్‌నబీ, రమేశ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, ఉప సర్పంచ్ వీరభద్రయ్య, మైనార్టీ నాయకులు మహ్మద్ రహీంపాషా, హఫీజ్, షేక్ అక్బర్, మహ్మద్ బషీర్, షేక్ రఫీ, అమీర్ పాల్గొన్నారు.


కరపత్రాల పంపిణీలో ఆర్‌పీఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సాంబయ్య, ఎంపీపీ రమేశ్

## బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది తరపున ఆర్‌పీఐ ప్రచారం

నెక్కొండ, నవంబర్ 16: ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి పెద్ది సుదర్శన్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జన్ను సాంబయ్య తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీపీ జాటోత్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లు, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బక్కి కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు వనం యాకాంతం పాల్గొన్నారు.

## దళితులంతా బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

నల్లబెల్లి, నవంబర్ 16: దళితజాతి అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో పట్టం కట్టాలని తెలంగాణ దళిత ఫెడరేషన్ పిలుపునిచ్చింది. నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం టీడీఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు దబ్బెట శ్రీనివాస్ మండలంలోని కొండాపూర్, లెంకలపల్లి, మూడుచెక్కలపల్లిలో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టీడీఎఫ్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కాకి సతీశ్, మండల ఇన్‌చార్జి కన్నం రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు గూబ రాజు, కొత్తపెల్లి అశోక్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలు, ఉపసర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్‌గౌడ్, మామిడిపెల్లి రాజు, నర్సయ్య, చిరంజీవి, రవి, మల్లయ్య, పైడి, నాగరాజు, పోషాలు, సుభద్ర, కవిత, శారద, రాధ, పాపక్క పాల్గొన్నారు.

### పెద్ది గెలుపు కోసం ముస్లింల ప్రార్థనలు

నల్లబెల్లి, నవంబర్ 16: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలోని మసీద్‌లో ముస్లింలు గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నర్సంపేట ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ నబీసాబ్ ఆధ్వర్యంలో మండలంలోని మేడెపల్లి, మూడుచెక్కలపల్లి, రంగాపూర్, నల్లబెల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ముస్లిం పెద్దలు నర్సంపేట కోఆప్షన్ మెంబర్ మహ్మద్ ముర్తుద్‌షాట్, నల్లబెల్లి మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ నజీమా నన్నేసాహెబ్, మైనార్టీ టౌన్ కార్యదర్శి ఎండీ అజీజుద్దీన్, అక్బర్, అంకూస్, అబ్బాస్‌అలీ, గౌస్‌ముస్తక్‌పాషా, షబ్బీర్ పాల్గొన్నారు.


కొండాపూర్‌లో టీడీఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రచారం

## ఎమ్మెల్యే పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నర్సంపేట రూరల్, నవంబర్ 16: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలతా రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, పత్రి కుమారస్వామి, అన్న కోమలా రాజమల్లు, రాజ్‌కుమార్, రాజు, ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీఆర్ఎస్ బీసీ సెల్ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, అర్శనపెల్లి వెంకటేశ్వర్లు, మహేశ్వరంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్ విస్తృత ప్రచారం చేపట్టారు. ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, వార్డు సభ్యుడు బొడిగె వినయ్ ప్రచారం నిర్వహించారు.


గురిజాలలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం


ఇటుకాలపల్లిలో సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు

## కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించం

నల్లబెల్లి, నవంబర్ 16: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బోల్లోనిపల్లి ఎన్‌హెచ్-365పై ఏర్పాటు చేసిన పోలీస్‌శాఖ చెక్‌పోస్టును గురువారం సీపీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎస్సై సైనాల నగేశ్, పోలీస్ సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.


బోల్లోనిపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న సీపీ